డిగ్రీని ఇప్పుడు కొనసాగించవచ్చా?

కాకతీయ వర్సిటీలో బీకాం కంప్యూటర్స్ (2014-17) చదివాను. మూడో ఏడాది అన్నీ, మొదటి, రెండో ఏడాదుల్లో కొన్ని సబ్జెక్టులు మిగిలిపోయాయి. ఈ డిగ్రీ ఇప్పుడు కొనసాగించొచ్చా? ఓపెన్ వర్సిటీలో డిగ్రీ చేయొచ్చా?

- అక్రం షేక్

■ సాధారణంగా ఏదైనా విశ్వవిద్యాలయంలో ఒక ప్రోగ్రాం పూర్తి చేయడానికి కనిష్ఠ, గరిష్ఠ కాల పరిమితులు ఆ యూనివర్సిటీల నిబంధనల ప్రకారం నిర్దేశించి ఉంటాయి. ఉదాహరణకు.. బీఏ/ బీఎస్సీ/ బీకాం డిగ్రీ కోర్సును కనిష్ఠంగా మూడు ఏళ్ల వ్యవధిలో పూర్తి చేయాలి. గరిష్ఠ వ్యవధి విషయానికొస్తే, ఒక్కో యూనివర్సిటీ ఒక్కో కాల పరిమితిని నిర్ణయిస్తోంది. చాలా యూనివర్సిటీలు డిగ్రీకి గరిష్ఠ పరిమితిని 5 సంవత్సరాలుగా, కొన్ని మాత్రం 6 సంవత్సరాలుగా నిర్ణయించాయి. కాకతీయ యూనివర్సిటీలో మూడేళ్ల డిగ్రీని ఆరేళ్లలో పూర్తిచేయాలి. మీరు 2014లో బీకాంలో చేరారు కాబట్టి, 2020 లోగా పూర్తి చేయాల్సింది. మీరు డిగ్రీ చదివినప్పుడు సంవత్సరాంత పరీక్షలు ఉన్నాయి. 2015/ 2016 తరువాత దేశంలో దాదాపు అన్ని యూనివర్సిటీలూ సెమిస్టర్ విధానంలోకి మారిపోయాయి. అందుకని మీరిప్పుడు బీకాం డిగ్రీని కొనసాగించలేరు. ఒకవేళ కాకతీయ యూనివర్సిటీ భవిష్యత్తులో ఎప్పుడైనా డిగ్రీ పూర్తి చేయడానికి ఒకే ఒక్క అవకాశం ఇచ్చినా, మీకు చాలా బ్యాక్‌లాగ్స్ ఉన్నాయి కాబట్టి, ఒకేసారి అన్ని పరీక్షల్లో ఉత్తీర్ణత కష్టం అవుతుంది. ఓపెన్ యూనివర్సిటీలో మరో డిగ్రీ చదవడానికి ఎలాంటి ఇబ్బందీ లేదు. కాకతీయ యూనివర్సిటీ అధికారులను సంప్రదించి మీ సందేహాలను నివృత్తి చేసుకోండి.

- ప్రొ. బెల్లంకొండ రాజశేఖర్, కెరియర్ కౌన్సెలర్

నోటీస్ బోర్డు

ప్రభుత్వ ఉద్యోగాలు

ముంబయిలో సైంటిస్ట్ పోస్టులు

ముంబయిలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఫర్ రిసెర్చ్ ఇన్ రీప్రొడక్టివ్ అండ్ చైల్డ్ హెల్త్... తాత్కాలిక ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ సైంటిస్ట్-డి (మెడికల్): 01 ★ ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్: 01

అర్హత: డిగ్రీ (సైన్స్), మెడికల్ పీజీ, పీహెచ్‌డీతో పాటు సంబంధిత పని అనుభవం. **వయసు:** సైంటిస్ట్ పోస్టుకు 45 ఏళ్లు, ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్ పోస్టుకు 35 ఏళ్లు మించకూడదు. **జీతం:** నెలకు సైంటిస్టుకు రూ.78,000. ఫీల్డ్ ఇన్వెస్టిగేటర్‌కు రూ.32,000. **ఎంపిక:** రాత పరీక్ష, ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 14-04-2024.
వెబ్‌సైట్: https://main.icmr.nic.in/

రామగుండం ఫర్టిలైజర్స్‌లో...

నోయిడాలోని రామగుండం ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్... కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.

★ చీఫ్ మేనేజర్: 01 ★ సీనియర్ మేనేజర్: 01

అర్హత: సీఎస్‌తో పాటు పని అనుభవం. లా గ్రాడ్యుయేట్లకు ప్రాధాన్యం ఉంటుంది. **జీతం:** నెలకు చీఫ్ మేనేజర్‌కు రూ.90,000- రూ.2,40,000. సీనియర్ మేనేజర్‌కు రూ.80,000- రూ.2,20,000.
దరఖాస్తు రుసుము: రూ.1000. ఎస్సీ/ ఎస్టీ/ దివ్యాంగులు/ ఈఎస్ఎం అభ్యర్థులకు రుసుము లేదు.
దరఖాస్తు హార్డ్ కాపీ స్వీకరణకు చివరి తేదీ: 25.04.2024.
వెబ్‌సైట్: https://www.rfcl.co.in/careers2.php

వాక్-ఇన్

టాటా మెమోరియల్ సెంటర్‌లో ..

ముంబయి టాటా మెమోరియల్ సెంటర్.. ఐసీయూ/ ఓటీ టెక్నీషియన్ పోస్టుల భర్తీకి ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
అర్హత: హెచ్ఎస్‌సీ (సైన్స్), ఎలక్ట్రానిక్స్ ఏడాది సర్టిఫికెట్/ డిప్లొమా కోర్సుతో పాటు పని అనుభవం. **వేతనం:** నెలకు రూ.23,000 - రూ.35,000.
ఇంటర్వ్యూ తేదీ: 04-04-2024.
ప్రదేశం: డైనింగ్ హాల్, ఫోర్త్ ఫ్లోర్, గోల్డెన్ జూబ్లీ బిల్డింగ్, టాటా మెమోరియల్ హాస్పిటల్, డాక్టర్ ఎర్నెస్ట్ బార్జస్ రోడ్, ముంబయి.
వెబ్‌సైట్: https://tmc.gov.in/m_events/Events/JobVacancies

ప్రవేశాలు

సీడీఎఫ్‌డీ, హైదరాబాద్‌లో పీహెచ్‌డీ

హైదరాబాద్‌లోని సెంటర్ ఫర్ డీఎన్ఏ ఫింగర్ ప్రింటింగ్ అండ్ డయాగ్నోస్టిక్స్ (సీడీఎఫ్‌డీ)... పీహెచ్‌డీ 2024-II ప్రోగ్రామ్‌లో ప్రవేశాలకు దరఖాస్తులను ఆహ్వానిస్తోంది.
పరిశోధనాంశాలు: సెల్ అండ్ మాలిక్యులర్ బయాలజీ, కంప్యూటేషనల్ బయాలజీ, డిసీజ్ బయాలజీ, జెనెటిక్స్, మాలిక్యులర్ మైక్రోబయాలజీ, ఇమ్యునాలజీ. **అర్హత:** మాస్టర్స్ డిగ్రీ (సైన్స్, టెక్నాలజీ, అగ్రికల్చర్) లేదా ఎంబీబీఎస్. చివరి సంవత్సరం విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చు. సీఎస్ఐఆర్/ యూజీసీ/ ఐసీఎంఆర్/ ఇన్‌స్పైర్/ యూజీసీ- ఆర్‌జీఎన్ఎఫ్ జూనియర్ రిసెర్చ్ ఫెలోషిప్. **ఎంపిక:** ఇంటర్వ్యూ ఆధారంగా.
ఆన్‌లైన్ దరఖాస్తుకు చివరి తేదీ: 24-04-2024.
వెబ్‌సైట్: http://www.cdfd.org.in/

మీ 'సామాజిక' ఖాతా ప్రొఫెషనల్‌గా ఇలా!

ఒక మంచి ఉద్యోగావకాశాన్ని అందుకోవడం అంత సులువు కాదు.. నియామక సంస్థలతో తరచూ సంప్రదింపులు చేయడంలో ప్రొఫెషనల్ సోషల్ మీడియా ఖాతాలు ముఖ్యపాత్ర పోషిస్తాయి. వాటిని ఎంత పద్ధతి ప్రకారం నిర్వహిస్తే, అంత వేగంగా, మెరుగైన అవకాశాలను చేజిక్కించుకోగలం. జాబ్ మార్కెట్‌లో ఒక నానుడి ఉంది.. 'ఫస్ట్ ఇంప్రెషన్ కలిగించడంలో సెకెండ్ ఛాన్స్ ఉండదు' అని! అందుకే మొదటిసారే మనం తెలపాల్సిన వివరాలు పూర్తిస్థాయిలో ఇచ్చేయగలగాలి. మరి ఇందుకు నిపుణులు సూచిస్తున్న మెలకువలు చూద్దామా!

ప్రస్తుతం ఉన్న విపణిలో ప్రతి చిన్న అవకాశమూ అపురూపమే! అయితే వాటిని అందుకోవడంలో మన సోషల్ మీడియా ఖాతా కూడా ప్రభావం చూపగలదు. అభ్యర్థి ఆన్‌లైన్‌లో ఎలా ఉంటున్నారు, ఎలాంటి వివరాలు పంచుకుంటున్నారు, ఎలా ప్రవర్తిస్తున్నారు, ఇలా అన్నింటినీ పరిశీలిస్తారు. ఇందు కోసం ఆసక్తికరమైన ఖాతా ఉండటం అవసరం. వాటిలో క్రియాశీలకంగా ఉంటూ అవసరమైన మేరకు వివరాలను పంచుకోవాలి. ఈ విధంగా మార్కెట్‌లో మనకంటూ ఒక స్థానం సంపాదించుకోగలుగుతాం. అలా అని ఉన్న సోషల్ మీడియా ఖాతాలన్నింటినీ ఒకేలా, తరచూ వాడాల్సిన అవసరం లేదు. ముఖ్యమైన ప్రొఫెషనల్ సైట్లను సక్రమంగా నిర్వహిస్తే సరిపోతుంది.

ఒకే పేరు

మొత్తం అన్ని సోషల్ మీడియా ఖాతాల్లోనూ ఒకే పేరు, హ్యాండిల్‌తో ఖాతాలుంటే రిక్రూటర్లకు మనల్ని గుర్తించడం సులభతరం అవుతుంది. అన్ని సోషల్ ఖాతాల్లోనూ ఒకే విధమైన హ్యాండిల్ అందుబాటులో ఉందో లేదో తెలుసుకునేందుకు కొన్ని ఉచిత టూల్స్ కూడా ఉన్నాయి. ఉదాహరణకు 'నేమ్‌చెకర్' అనే టూల్ ద్వారా మనం ఎంచుకున్న హ్యాండిల్ ఏయే ఖాతాల్లో అందుబాటులో ఉందో, వేటిల్లో వేరే వాళ్లు తీసుకున్నారో తెలుసుకోవచ్చు. ఇలా ఎంచుకుని అన్నిచోట్లా ఒకే విధమైన పేరుతో ఉండటం వల్ల ఎవరు వెతికేందుకు ప్రయత్నించినా సులభంగా ఖాతా కనిపిస్తుంది.

వివిధ ఖాతాల్లో..

వెంటనే ఉపయోగించినా, లేకున్నా.. అన్ని సోషల్ మీడియా వేదికల్లోనూ ఖాతాలు ఉండటం అవసరం. కొందరు కొన్నింటినే అధికంగా వినియోగిస్తుంటారు. అందువల్ల ఎవరు ఎందులో వెతికినా మన వివరాలు కనిపించేలా ఖాతాలు ఉండటం మంచిది. కనీస వివరాలతోపాటు ముఖ్యమైన అంశాలను అందులో పంచుకుంటే ఎటువంటి అవకాశాలూ చేజారవు. అయితే వేదిక ఎటువంటిది అయినా ఖాతా మాత్రం ప్రొఫెషనల్‌గా ఉండేలా జాగ్రత్త వహించడం ప్రధానం.

ఒకే చిత్రం

ఖాతాలు అనేకం ఉన్నా, వాటికి ఉపయోగించే ప్రొఫైల్ ఫొటో మాత్రం ఒక్కటే ఉండాలి. అది వీలైనంత నాణ్యతతో, చక్కగా కనిపించేలా ఉండటం మంచిది. ఆఫీసుకు వేసుకువెళ్లే దుస్తులు, అధికారికంగా కనిపించే లుక్‌తో ఉండటం ఎదుటివారికి సదభిప్రాయాన్ని కలిగిస్తుంది. కావాలంటే సభలు, సమావేశాలు వంటి వాటిలో మాట్లాడే స్టిల్స్ కూడా పెట్టుకోవచ్చు. ఒకే చిత్రం అన్నిచోట్లా ఉండటం వల్ల రిక్రూటర్లు ప్రొఫైల్ గుర్తుపట్టడానికి సులభంగా ఉంటుంది. సోషల్ మీడియా ఖాతాలు స్థిరంగా ఉన్నట్లు కనిపిస్తుంది.

చిత్రం వెనుక..

ప్రొఫైల్ చిత్రాన్ని పక్కన పెడితే.. వెనుక ఉండే బ్యాక్‌గ్రౌండ్ కవర్‌ను మాత్రం నచ్చినట్టుగా మార్చుకోవచ్చు. మన ఆసక్తి, అభిరుచులు, లక్ష్యాలు, విజయాలు.. వేటినైనా ప్రతిబింబించేలా ఆ చిత్రాలు ఉండవచ్చు. అయితే సాధారణంగా ప్రొఫైల్ పిక్చర్ కంటే వీటికి ఎక్కువ రిజల్యూషన్‌తో కూడిన చిత్రాలు అవసరం అవుతాయి. వ్యక్తిగత చిత్రాలు ఉంటే సరి, లేదంటే ఆన్‌లైన్‌లో సేకరించిన వాటినైనా ఉపయోగించవచ్చు. ఎటొచ్చీ ఎంత మంచి చిత్రాలను ఎంచుకున్నాం, ఎటువంటి రంగులు మన ప్రొఫైల్‌లో కనిపిస్తున్నాయో రిక్రూటర్లు గమనిస్తారనే సంగతి దృష్టిలో ఉంచుకోవాలి.

పోస్టులు

ఖాతాల్లో పోస్ట్ చేసే సమాచారం, ఇతర విషయాలేవైనా హుందాగా, వివాదరహితంగా, ఇబ్బందికి తావు లేనివై ఉండాలి. సందర్భానుసారం పోస్ట్ చేయడం, సరైన పద్ధతిలో ఖాతాను నిర్వహించడం మెరుగు. ప్రభుత్వాలు, మతాల వంటి సున్నితమైన అంశాల జోలికి వెళ్లకుండా ఉండటమే మంచిదంటున్నారు నిపుణులు. బలమైన, ఆసక్తికరమైన పోస్టుల ద్వారా రిక్రూటర్లు మన ప్రొఫైల్‌పై ఎక్కువ సమయం గడిపేలా ప్రయత్నించవచ్చు.

గోప్యత

కొందరు ఖాతాలను లాక్ చేసుకోవడం, ప్రైవసీ సెట్టింగ్స్‌ను ఉపయోగించడం వంటివి చేస్తుంటారు. అయితే ఉద్యోగ ప్రయత్నాల్లో ఉన్నప్పుడు మాత్రం మన ఖాతాను అందరూ చూసేలా ఉంచడమే మంచిది. వీలైనంత మందికి కాంటాక్ట్ షేర్ కావాలి. అప్పుడే ఎక్కువ సంస్థలకు మన గురించి తెలిసే వీలుంటుంది.

ప్రత్యేకమైన బయో

ప్రపంచానికి మనమేంటో మన మాటల్లోనే చెప్పే అవకాశమే మనం రాసే బయో. అది క్లుప్తంగా, పొందికగా తక్కువ మాటల్లో ఎక్కువ సమాచారం ఇచ్చే విధంగా ఉండాలి. ప్రతి వేదికకూ పదాల నిడివి ఉంటుంది. దానికి తగిన విధంగా అందులోనే మన గురించి తెలియజేయాలి. మనకు సంబంధించిన సానుకూల వివరాలు మాత్రమే అందులో ఉండాలి. హ్యాష్‌ట్యాగ్‌లను తగిన విధంగా, మరీ ఎక్కువ - మరీ తక్కువ కాకుండా ఉపయోగించాలి.

పర్యవేక్షణ

కేవలం మనం పోస్ట్ చేసే కంటెంట్ సరిగ్గా ఉంటే సరిపోదు.. ఇతరులు మనల్ని ట్యాగ్ చేసే అంశాలు, వారు పెట్టే కామెంట్ల వంటి వాటిపైనా జాగ్రత్త వహించాలి. దీని ద్వారా మనం ఎంత శ్రద్ధగా ఖాతాలు, అవి ఇతరులకు ఇచ్చే అభిప్రాయం పట్ల శ్రద్ధ తీసుకుంటున్నామో తెలుస్తుంది. అశ్లీలకరమైన, వివాదాస్పద విషయాల్లో పరోక్షంగానైనా జోక్యం చేసుకోకుండా ఉండాలి.

లింకులు

మన ఖాతాల సోషల్ మీడియా లింకులు సరిగ్గా ఉన్నాయో లేదో పరిశీలించుకోవాలి. వేరే ఖాతాలుంటే వాటి ద్వారా ప్రొఫెషనల్ అవసరాలకు ఉపయోగించే ఖాతాలు ఎలా కనిపిస్తున్నాయో చూసుకుంటూ ఉండటం, లింకులు సక్రమంగా తెరుచుకుంటున్నాయో లేదో పరిశీలించడం చేస్తుండాలి. ఒక్కోసారి సాంకేతిక సమస్యల వల్ల సరిగ్గా లింకులు ఓపెన్ కాకపోతే మంచి అవకాశాలను కోల్పోయే ప్రమాదం ఉంది!

నమ్మకం పెంచుకునేలా..

ప్రొఫైల్‌ను వీలైనన్ని చోట్ల వెరిఫై చేయించుకోవడం కూడా నమ్మకాన్ని చూరగొనేందుకు ఉపయోగపడుతుంది. అందులో వాడుతున్న భాష తప్పులు లేకుండా ఉండాలి. అలా తప్పులతో కూడిన ప్రొఫైల్స్ ఆసక్తిని తగ్గిస్తాయి, తక్కువ అభిప్రాయాన్ని కలిగిస్తాయి. చక్కని భాష వాడుతూ, ఎంత కావాలో అంతే పోస్ట్ చేస్తూ ఉండటం అవసరం. మార్కెట్ బజ్ వర్డ్స్‌ను ఉపయోగించుకుంటూనే మనకున్న నైపుణ్యాలను జోడించడం మంచిది.

సెయిల్‌లో కొలువులు

స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (సెయిల్)కు చెందిన బొకారో స్టీల్ ప్లాంట్.. 108 ఎగ్జిక్యూటివ్, నాన్-ఎగ్జిక్యూటివ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. కంప్యూటర్ ఆధారిత పరీక్ష, స్కిల్‌టెస్ట్, ధ్రువపత్రాల పరిశీలన, ఇంటర్వ్యూల ఆధారంగా విజేతలను ఎంపిక చేస్తారు.

ప్రకటించినవాటిలో కొన్ని ఉద్యోగాలు బొకారో స్టీల్ ప్లాంట్‌లో.. మరికొన్ని ఝార్ఖండ్ మైన్స్‌లో ఉన్నాయి. సీనియర్ కన్సల్టెంట్, కన్సల్టెంట్/ సీనియర్ మెడికల్ ఆఫీసర్, మెడికల్ ఆఫీసర్, మెడికల్ ఆఫీసర్ (ఓహెచ్ఎస్), అసిస్టెంట్ మేనేజర్ (సేఫ్టీ) మొదలైన ఎగ్జిక్యూటివ్ పోస్టులు 27. వీటితోపాటుగా 81 నాన్ ఎగ్జిక్యూటివ్ ఉద్యోగాలూ ఉన్నాయి.

1. అపరేటర్ కమ్ టెక్నీషియన్ (బాయిలర్)-8: మెట్రిక్యులేషన్‌తోపాటు మూడేళ్ల ఫుల్‌టైమ్ మెకానికల్/ ఎలక్ట్రికల్/ కెమికల్/ పవన్ ప్లాంట్/ ప్రొడక్షన్/ ఇన్‌స్ట్రుమెంటేషన్ ఇంజినీరింగ్ డిప్లొమా పాసవ్వాలి. ఫస్ట్ క్లాస్ బాయిలర్ అటెండెంట్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ ఉండాలి. వయసు 30 ఏళ్లకి మించకూడదు.

2. అటెండెంట్ కమ్ టెక్నీషియన్ (బాయిలర్)-12: మెట్రిక్యులేషన్‌తోపాటు సంబంధిత విభాగంలో ఐటీఐ (ఫుల్‌టైమ్) పూర్తిచేయాలి. సెకండ్‌క్లాస్ బాయిలర్ అటెండెంట్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ ఉండాలి.

3. అపరేటర్ కమ్ టెక్నీషియన్ ట్రెయినీ (ఎలక్ట్రికల్)-15: మెట్రిక్యులేషన్, ఎలక్ట్రికల్ డిప్లొమా పాసవ్వాలి.

4. అపరేటర్ కమ్ టెక్నీషియన్ ట్రెయినీ (మైనింగ్)-5: మెట్రిక్యులేషన్‌తోపాటు మైనింగ్ డిప్లొమా పూర్తిచేయాలి.

5. మైనింగ్ ఫోర్‌మేన్-3: మెట్రిక్యులేషన్‌తోపాటు మైనింగ్ డిప్లొమా ఉత్తీర్ణులు కావాలి. మైన్స్ ఫోర్‌మేన్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ ఉండాలి.

6. సర్వేయర్-1: మెట్రిక్యులేషన్, డిప్లొమా ఇన్ మైనింగ్/ డిప్లొమా ఇన్ మైనింగ్ అండ్ మైన్స్ సర్వే పాసవ్వాలి. సర్వేయర్స్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ ఉండాలి.

7. మైనింగ్ మేట్-3: మెట్రిక్యులేషన్, మైనింగ్ మేట్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ ఉండాలి.

8. అటెండెంట్ కమ్ టెక్నీషియన్ (ట్రెయినీ)-34: మెట్రిక్యులేషన్, ఐటీఐ తోపాటు కనీసం ఏడాది అప్రెంటిస్‌షిప్ ట్రెయినింగ్ పూర్తిచేయాలి. నేషనల్ అప్రెంటిస్ సర్టిఫికెట్ ఉండి.. ఐరన్ ఓర్ మైన్‌లో పనిచేసివుండాలి.

■ డిప్లొమా 50 శాతం మార్కులతో పాసవ్వాలి. ఎస్సీ/ ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ, డిపార్ట్‌మెంటల్ అభ్యర్థులకు 40 శాతం సరిపోతుంది.

■ డిస్టెన్స్/ కరస్పాండెన్స్/ ఆఫ్ క్యాంపస్ విధానంలో చదివినవారు దరఖాస్తు చేయడానికి అనర్హులు.

వయసు: నాన్-ఎగ్జిక్యూటివ్ పోస్టులకు అభ్యర్థుల వయసు 28 సంవత్సరాలు మించకూడదు. గరిష్ఠ వయసులో.. ఎస్సీ/ఎస్టీలకు ఐదేళ్లు, ఓబీసీ (ఎన్‌సీఎల్)లకు మూడేళ్లు, పీడబ్ల్యూబీడీలకు పదేళ్లు, ఎక్స్-సర్వీస్‌మెన్‌కు మూడేళ్లు, డిపార్ట్‌మెంటల్ వారికి పదేళ్ల సడలింపు ఉంటుంది.

శారీరక ప్రమాణాలు: రాత పరీక్ష, స్కిల్ టెస్టుల్లో అర్హత సాధించినవారికి వైద్య పరీక్షలు నిర్వహించి తుది ఎంపిక చేస్తారు. ఇంజినీరింగ్ పురుష అభ్యర్థుల ఎత్తు 155 సెం.మీ., నాన్ ఇంజినీరింగ్ వారి ఎత్తు 150 సెం.మీ. ఉండాలి. బరువు 45 కిలోలు, ఛాతీ 72-75 సెం.మీ. ఉండాలి. దృష్టి లోపాలు ఉండకూడదు. మహిళల ఎత్తు 143 సెం.మీ., బరువు 35 కేజీలు ఉండాలి.

దరఖాస్తు ఫీజు: ఎగ్జిక్యూటివ్ పోస్టులకు: రూ.700, ఎస్సీ/ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ డిపార్ట్‌మెంటల్/ ఈఎస్ఎం వారికి ప్రాసెసింగ్ ఫీజు రూ.200.

■ గ్రేడ్ ఎస్-3 (అపరేటర్ కమ్ టెక్నీషియన్, మైనింగ్ ఫోర్‌మేన్, సర్వేయర్) పోస్టులకు: రూ. 500. ఎస్సీ/ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ డిపార్ట్‌మెంటల్/ ఈఎస్ఎం అభ్యర్థులకు రూ.150.

■ గ్రేడ్ ఎస్-1 (మైనింగ్ మేట్, అటెండెంట్ కమ్ టెక్నీషియన్-ట్రెయినీ, అటెండెంట్ కమ్ టెక్నీషియన్-బాయిలర్) పోస్టులకు: రూ.300. ఎస్సీ/ఎస్టీ/ పీడబ్ల్యూబీడీ/ డిపార్ట్‌మెంటల్/ ఈఎస్ఎం వారికి రూ.100.

ఎంపిక: ప్రశ్నపత్రం ఇంగ్లిష్, హిందీ భాషల్లో ఉంటుంది. ప్రతి తప్పు సమాధానానికీ పావు మార్కు తగ్గిస్తారు.

■ **అపరేటర్ కమ్ టెక్నీషియన్ (బాయిలర్), అపరేటర్ కమ్ టెక్నీషియన్ (ట్రెయినీ) ఎలక్ట్రికల్/ మైనింగ్ ఫోర్‌మేన్, సర్వేయర్ పోస్టులకు:** ప్రశ్నపత్రంలో ఆరు సెక్షన్లు ఉంటాయి. సెక్షన్-ఎ: వెర్బల్ ఎబిలిటీ, సెక్షన్-బి: క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, సెక్షన్-సి: జనరల్ నాలెడ్జ్, సెక్షన్-డి: క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, సెక్షన్-ఇ: డొమైన్ నాలెడ్జ్ సంబంధిత డిప్లొమా ఇంజినీరింగ్/ టెక్నికల్ స్ట్రీమ్ నుంచి ప్రశ్నలు ఇస్తారు. వ్యవధి 90 నిమిషాలు.

■ **మైనింగ్‌మేట్, అటెండెంట్ కమ్ టెక్నీషియన్ (బాయిలర్), మైనింగ్‌మేట్, అటెండెంట్ కమ్ టెక్నీషియన్ (ట్రెయినీ) పోస్టులకు:** సెక్షన్-ఎ: వెర్బల్ ఎబిలిటీ, సెక్షన్-బి: జనరల్ నాలెడ్జ్, సెక్షన్-సి: లాజికల్ రీజనింగ్, సెక్షన్-డి: క్వాంటిటేటివ్ ఆప్టిట్యూడ్, సెక్షన్-ఇ: డొమైన్ నాలెడ్జ్ నుంచి ప్రశ్నలు అడుగుతారు. వ్యవధి 90 నిమిషాలు.

■ ఒకటికంటే ఎక్కువ పోస్టులకు అర్హతలు ఉన్నట్లయితే.. ఆసక్తి ఉన్నవారు ప్రతి పోస్టుకూ వేర్వేరుగా దరఖాస్తు చేయాలి.

■ దరఖాస్తును సమర్పించిన తర్వాత ప్రింటవుట్‌ను భద్రపరుచుకోవాలి. దీన్ని ట్రేడ్/ స్కిల్ టెస్ట్ సమయంలో చూపించాలి..

■ స్కిల్‌టెస్ట్/ ట్రేడ్‌టెస్ట్/ ఇంటర్వ్యూ సమయంలో ధ్రువపత్రాలను పరిశీలిస్తారు.

దరఖాస్తుల ప్రారంభ తేదీ: 16.04.2024
దరఖాస్తుకు చివరి తేదీ: 07.05.2024
వెబ్‌సైట్: www.sail.co.in

వర్క్ ఫ్రమ్ హోమ్

బిజినెస్ డెవలప్‌మెంట్ (సేల్స్)

సంస్థ: ఓయెల్యాబ్స్
నైపుణ్యాలు: ఈమెయిల్ మార్కెటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-పవర్‌పాయింట్
స్టైపెండ్: నెలకు రూ.10,000-20,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 10
☛ internshala.com/i/e79a1e

సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: వాట్‌ఏపోర్ట్రెయిట్
నైపుణ్యాలు: క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్ మాట్లాడటం, ఈమెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సెర్చ్ ఇంజిన్, సోషల్ మీడియా మార్కెటింగ్
స్టైపెండ్: నెలకు రూ.8,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 10
☛ internshala.com/i/dcbba6

మీడియా అండ్ పబ్లిక్ రిలేషన్స్

సంస్థ: స్వస్థ్య ప్లస్ నెట్‌వర్క్
నైపుణ్యాలు: మీడియా అండ్ పబ్లిక్ రిలేషన్స్
స్టైపెండ్: నెలకు రూ.5,000-20,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 10
☛ internshala.com/i/436bf9

ఆండ్రాయిడ్ యాప్ డెవలప్‌మెంట్

సంస్థ: పింక్‌మూన్ యాప్స్
నైపుణ్యాలు: ఆండ్రాయిడ్, ఫైర్‌బేస్, కాట్లిన్
స్టైపెండ్: నెలకు రూ.5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 10
☛ internshala.com/i/08e6f2

సోషల్ మీడియా మార్కెటింగ్

సంస్థ: ఇన్వెస్ట్ మైండ్‌సెట్
నైపుణ్యాలు: క్రియేటివ్ రైటింగ్, ఇంగ్లిష్, డిజిటల్, ఈమెయిల్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, సెర్చ్ ఇంజిన్, సెర్చ్ ఇంజిన్ ఆప్టిమైజేషన్, సోషల్ మీడియా మార్కెటింగ్
స్టైపెండ్: నెలకు రూ.4,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 10
☛ internshala.com/i/35bf2f

వీడియో ఎడిటింగ్/ మేకింగ్

సంస్థ: బవేజా మీడియా
నైపుణ్యాలు: అడోబ్ ఆఫ్టర్ ఎఫెక్ట్స్, ఇలస్ట్రేటర్, ఫొటోషాప్, ప్రీమియర్ ప్రో, వీడియో ఎడిటింగ్, వీడియో మేకింగ్
స్టైపెండ్: నెలకు రూ.6,000-7,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 9
☛ internshala.com/i/a7e60b

తాజా ఇంటర్న్‌షిప్‌లు

ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ (రిసెర్చ్ పేపర్)

సంస్థ: మైమెగామైండ్స్
నైపుణ్యాలు: ఎలక్ట్రికల్ ఇంజినీరింగ్ (రిసెర్చ్ పేపర్)
స్టైపెండ్: నెలకు రూ.6,500-7,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 9
☛ internshala.com/i/5a2f1b

డాట్ సాల్వింగ్ ఎక్స్‌పర్ట్ (స్టాటిస్టిక్స్)

సంస్థ: కుందుజ్ టెక్నాలజీస్
నైపుణ్యాలు: మేథమెటిక్స్, ఆన్‌లైన్ టీచింగ్, స్టాటిస్టిక్స్, టీచింగ్
స్టైపెండ్: నెలకు రూ.5,000-6,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 10
☛ internshala.com/i/d5ea23

3డీ ఆర్ట్ ఇన్‌టర్న్

సంస్థ: ట్రైలుక్స్ టెక్నాలజీస్
నైపుణ్యాలు: ఆటోడెస్క్ మాయా, యూనిటీ 3డీ, యూనిటీ ఇంజిన్, అన్‌రియల్ ఇంజిన్
స్టైపెండ్: నెలకు రూ.1,000-5,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 10
☛ internshala.com/i/4e2724

ఇన్‌సైడ్ సేల్స్

సంస్థ: క్లౌడ్‌బర్డ్ డిజిటల్
నైపుణ్యాలు: ఇంగ్లిష్ మాట్లాడటం, రాయడం, సేల్స్, సేల్స్ పిచ్
స్టైపెండ్: నెలకు రూ.10,000-15,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 9
☛ internshala.com/i/1c73a6

కోడింగ్ జూనియర్ సంస్థలో

I. పీహెచ్‌పీ డెవలప్‌మెంట్

నైపుణ్యాలు: బూట్‌స్ట్రాప్, కోడ్ ఇగ్నైటర్, సీఎస్ఎస్, ఫిగ్మా, హెచ్‌టీఎంఎల్, జావా స్క్రిప్ట్, జేక్వెరీ, లారావెల్, మైఎస్క్యూఎల్, నోడ్.జేఎస్, పీహెచ్‌పీ, రెస్ట్ ఏపీఐ
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 10
☛ internshala.com/i/d55ed5

2. ఫ్లట్టర్ డెవలప్‌మెంట్

నైపుణ్యాలు: ఆండ్రాయిడ్, క్లౌడ్, ఫైర్‌స్టోర్, డార్ట్, ఫైర్‌బేస్, ఫ్లట్టర్, రెస్ట్ ఏపీఐ
స్టైపెండ్: నెలకు రూ.15,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 10
☛ internshala.com/i/010646

ప్రొడక్ట్ మేనేజ్‌మెంట్

సంస్థ: టాయ్‌సెల్ ఎంటర్‌ప్రైజెస్
నైపుణ్యాలు: ఎఫెక్టివ్ కమ్యూనికేషన్, ఈమెయిల్ మార్కెటింగ్, ఎంఎస్-ఎక్సెల్, ఎంఎస్-ఆఫీస్, ప్రొడక్ట్ స్ట్రాటజీ
స్టైపెండ్: నెలకు రూ.7,000
దరఖాస్తు గడువు: ఏప్రిల్ 11
☛ internshala.com/i/36afbf